ప్రజాశక్తి

శుక్రవారం 11 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మార్కెట్ మాయాజాలం

- అటు రైతులకు, ఇటు వినియోగదారులకు కుచ్చుటోపి
- మిర్చి విక్రయాల్లో రైతులకు తొలగని ఆటుపోట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి మార్కెట్‌లో ధరల పతనం కొనసాగుతోంది. అయితే రిటైల్ మార్కెట్‌లో ధరల తగ్గుదలలో గతేడాది కంటే ఈ ఏడాది పెద్దగా వ్యత్యాసం లేదు. కారం ప్యాకెట్ల ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. కానీ రైతుల తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వేసవి సెలవుల తరువాత గుంటూరు మిర్చి యార్డులో పరిస్థితిలో మార్పేమీ లేదు. దాదాపు నెల రోజుల పాటు వేసవి సెలవుల అనంతరం గత నెల 10న గుంటూరు మిర్చి యార్డులో క్రయ విక్రయాలు పునరుద్ధరించారు. దాదాపు గత నెల రోజుల కాలంలో యార్డుకు సగటున రోజుకు 40 నుంచి 45 వేల బస్తాలు వస్తున్నాయి. బుధ వారం యార్డుకు 41,480 టిక్కీలు యార్డుకు రాగా పాత నిల్వలతో కలిపి 44, 205 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 7114 టిక్కీలు నిల్వ ఉన్నాయి. ప్రస్తుతం కనీస ధర రూ.9500, గరిష్ట ధర రూ.12,500 ధర లభిస్తోంది.

ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని 132 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 60 వేల టిక్కీలు నిల్వ ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా రైతులకు చెందినవి కాగా మిగతావి వ్యాపారులవి. ఈ ఏడాది విదేశాలకు ఆర్డర్లు లేవని వ్యాపారులు ధరలు తగ్గించారు. అయితే చైనాకు మాత్రమే దాదాపు రెండు లక్షల టన్నుల మిర్చి ఎగుమతి చేశారు. కొన్ని నిల్వలకు మాత్రం మిర్చిపై పురుగు మందుల అవశేషాలు ఉన్నాయని చైనా నుంచి తిప్పి పంపారు. ఇతర దేశాలకు కూడా మరో లక్ష టన్నుల ఆర్డర్లు వచ్చాయి. ఆర్డర్లు లేవనే సాకుతో సగానికి సగం ధరలు తగ్గించిన వ్యాపారులు ఆర్డర్లు పొంది ఎగుమతి బాటలో ఉన్నారు. దీంతో వ్యాపారుల సిండికేట్ వల్లే ఈ ఏడాది ధరల పతనం జరిగిందని రైతులు ఆలస్యంగా గ్రహించారు. ధరలు తగ్గడం వల్ల ఈ ఏడాది రైతులు మిర్చి సాగు వైపు కూడా విముఖత వ్యక్తం చేస్తున్నారు.

2024 వరకు క్వింటాళ్‌కు కనీస ధర రూ.18 వేల వరకు పలకగా ఈ ఏడాది కనీస ధర రూ.9 వేలకు తగ్గింది. మిర్చి ధర భారీగా తగ్గినా ఐటిసి వంటి సంస్థలు 100 గ్రాముల కారం ప్యాకెట్‌ను రూ.50 నుంచి రూ.45కి మాత్రమే తగ్గించడం గమనార్హం. జిల్లాలోని కిరాణా మార్కెట్‌లో కూడా మిర్చి ధర కిలోరూ.200 నుంచి రూ.250 వరకు విక్రయిస్తున్నారు. 2019 నుంచి 2024 వరకు కనీస ధర రూ.18 వేలు, గరిష్ట ధర రూ.27 వేల వరకు పలికింది. దీంతో రైతులు ఈ ఏడాది మిర్చి సాగుకు అధికంగా పెట్టుబడి పెట్టారు. ఎకరాకు రూ.2 లక్షల నుంచి రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ధరలు తగ్గడంతో ఒక్కోరైతు ఎకరాకు రూ.లక్ష వరకు నష్టపోయారు. ఈ ఏడాది ధరలు భారీగా పడిపోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోలేదు. క్వింటాళ్ కేవలం రూ.11,781 కంటే ధర తగ్గితే రైతులకు సాయం చేస్తామని ప్రకటించినా ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదు. ఈ నేపథ్యంలో రైతుల ఈ ఏడాది మిర్చి సాగుకు విముఖంగా ఉన్నారు.

సిపిఎం శ్రేణులు, రైతులపై ఎస్ఐ రవిబాబు, ఇతర పోలీసుల దౌర్జన్యం

దొంగదెబ్బ

- రైతుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకునిపై టిడిపి నాయకుని దాడి
- ఫిర్యాదు చేయడానికి వేళ్తే ఎస్ఐ సైతం దౌర్జన్యం
- దాడి చేసిన వారిపై కేసు, అరెస్టు కోసం సిపిఎం ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయ అవసరాల కోసం బ్యాంకులో బంగారాన్ని తనఖా పెట్టి మోసపోయిన రైతుల పక్షాన పోరాడుతున్న సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావుపై టిడిపి మండల అధ్యక్షులు మొగిలి జాన్, అతని సోదరుడు సమీర్ మరికొందరు కలిసి దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించగా ఎస్ఐ బి.రవిబాబు సైతం దౌర్జన్యానికి దిగారు. దీంతో సిపిఎం శ్రేణులు మండల కేంద్రమైన క్రోసూరులో రాస్తారోకో చేపట్టాయి. గురువారం జరిగిన ఈ ఘటనలపై బాధిత సిపిఎం నాయకుల వివరాల ప్రకారం..

క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో 440 మంది రైతులు బంగారు తనఖా పెట్టిన రుణాలు తీసుకున్నారు. కొన్నాళ్లకు ఈ బంగారం మాయమవడంతో అప్పటి నుండి రైతులకు న్యాయం కోసం సిపిఎం పోరాడుతోంది. పలుమార్లు బ్యాంకు వద్ద ఆందోళనలు చేయడంతోపాటు అధికారులతోనూ చర్చలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో సుమారు 300 మంది రైతులకు రూ.కోటి పరిహారాన్ని బ్యాంకు చెల్లించింది. మరో 140 మందికి రూ.75 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాత్సారం చేస్తుండడంతో తిమ్మిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో రైతులు గురువారం బ్యాంకుకు తాళం వేసి మరోసారి ఆందోళనకు దిగారు. సాయంత్రం చర్చిద్దామని అధికారులు చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం హనుమంతరావు క్రోసూరు వచ్చే క్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు, బంగారం వ్యాపారి అయిన మొగిలి జాన్, అతని సోదరుడు సమీర్ దారికాచి హనుమంతరావుపై దాడికి దిగారు. దొడ్లేరులో ▶ 2లో

వినియోగదారుల ఫోరానికి
హైకోర్టు అక్షింతలు

రిమాండ్ పొడిగింపు పేరుతో మూడేళ్లు జైల్లో ఉంచుతారా..?! - వెంటనే విడుదలకు ఆదేశాలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరం తీరును రాష్ట్ర హైకోర్టు తప్పుపట్టింది. తన బాబాయ్‌ని గత మూడేళ్లుగా అన్యాయంగా జైల్లో ఉంచారని అల్లాబక్షు అనే వ్యక్తి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా దీన్ని విచారించిన డివిజన్ బెంచ్ ఈ విషయాన్నీ సీరియస్‌గా తీసుకుని జైలులో ఉన్న అల్లాబక్షును విడుదలకు ఆదేశాలిచ్చింది. దీనిపై వివరాల ప్రకారం..

గుంటూరులో విజయసారధి హౌసింగ్ పేరుతో సయ్యద్ అల్లాబక్షు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో డిపాజిట్‌లు తీసుకొని మోసం చేసారని పలువురు గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరంలో 2022లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై ఫోరం అప్పట్లో అల్లాబక్షుకు రిమాండ్ విధించి గుంటూరు జిల్లా జైలుకు పంపింది. అప్పటి నుండి రిమాండ్ పొడిగింపు పేరుతో అతన్ని జైల్లోనే ఉంచింది. వాస్తవానికి వినియోగదారుల ఫోరానికి రిమాండ్ విధించడం, మూడేళ్లు దాక అలానే పొడిగించే అధికారం లేదని పిటిషనర్ తరపున హైకోర్టు న్యాయవాది గుడిపూడి శ్రీహర్ష వాదనలు వినిపించారు. అదేవిధంగా జైలులో ఉన్న వ్యక్తిపై ▶ 2లో

విద్యార్థులతో మంత్రి, కలెక్టర్ నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, డిఇఒ రేణుక తదితరులుప

తల్లిదండ్రులే తొలిగురువులు

- విద్య, వైద్యం పైనే ప్రభుత్వం దృష్టి
- మూడు నెలల్లో గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిస్తాం
- మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

విద్యార్థులకు తొలి గురువులు తల్లిదండ్రులేనని, వారి భవిష్యత్తుకు పునాది వేసేది వారేనని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం సందర్భంగా స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గతేడాది ఇదే సమావేశానికి పార్వతీపురంలో హాజరయ్యానని, గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేని పరిస్థితుల్లో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే తపన ▶ 2లో

నేడు ప్రపంచ జనాభా దినోత్సవ సభ

హాజరుకానున్న సిఎం చంద్రబాబు - ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం వెలగపూడి రాష్ట్ర సచివాలయం సమీపంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు హాజరుకానున్న నేపథ్యంలో అధికారయంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. కొద్దిపాటి పనులు మినహా ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. పనులను గురువారం రాష్ట్ర ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరి అనంత శంకర్, జిల్లా జెసి ఎ.భార్గవ్‌తేజ పరిశీలించారు. సభాస్థలి, వాహనాల పార్కింగ్, తాగునీరు, పారిశుధ్య పనులు నిర్వహణ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవికుమార్, ఎస్ఎస్‌జి అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్‌డిఒ శ్రీనివాసరావు, జెడ్‌పి సిఇఒ జ్యోతిబసు, డ్వామా పీడీ శంకర్, డిపిఒ నాగసాయికుమార్, సిఆర్‌డిఎ ఇఇ శ్రీనివాసరావు, డిఎస్‌డబ్ల్యూ ఆర్ఐ సురేష్, తుళ్లూరు, గుంటూరు తూర్పు తహాశీలార్లు సుజాత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందులు కొనుగోలు చేయండి

దాల్ మిల్లర్లతో సమావేశంలో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కందుల ధరలు తగ్గుతున్న నేపథ్యంలో జిల్లా రైతుల నుంచి కందులు కొనుగోలు చేయాలని దాల్ మిల్లర్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కందుల కొనుగోలుపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దాల్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. వినుకొండ, దాచేపల్లి మండలాల్లో రైతుల వద్ద ఉన్న కందులను మిల్లర్లు మెరుగైన ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. వారంలోగా రైతులకు, మిల్లర్లకు ఆమోదయోగ్యమైన ఒక ధరను మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నిర్ణయించి కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు,నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీఓ లు మధులత, రమణాకాంత్ రెడ్డి, మురళీ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు అక్షింతలు

(మొదటి పేజీ తరువాయి)

చాలా కేసులు ఉన్నాయని ప్రభుత్వం తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తిని మూడేళ్ల పాటు విచారణ పేరుతో రిమాండు పొడిగించి జైల్లో పెట్టే అధికారం గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరానికి లేదని.. చట్టానికి అనుగుణంగా ఫోరమ్ పనిచేయాలని ఆదేశించడంతోపాటు మార్గదర్శకాలు జారీ చేసింది. జైల్లో ఉన్న అల్లాబక్షును వెంటనే విడుదల చేయాలని గుంటూరు జిల్లా జైలు అధికారులకు హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్‌కు గుంటూరు న్యాయవాది ఆలీఖాన్ సహకరించారు.

తల్లిదండ్రులే తొలిగురువులు

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరగా చూశానని అన్నారు. మన ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందిన నేపథ్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులకు కొరత లేదని, ఆ కారణంగానే గిరిజన ప్రాంతంలో ఉన్న శ్రద్ధ ఇక్కడ కనిపించలేదని అన్నారు. విద్య, వైద్యం రెండింటికీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఈ ఏడాది విద్యార్థులకు రూ.36 వేలకోట్లు ఖర్చు చేసిందని, దీనిని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. ప్రత్యేకించి తెనాలి ప్రాంతంలో మూడు నెలలలో గంజాయి డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. దానిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే వారి ఆస్తుల వేలానికి, పట్టణ బహిష్కరణకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈగల్ టీం ఎస్పీ నగేష్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, వాటిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ అంజనా సిన్హా, మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, డిఇఒ రేణుక మాట్లాడారు. తొలుత విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం వివిధ పోటీలను నిర్వహించింది. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ టి.రాధిక, వైస్ చైర్మన్ ఎ.నాగవేణి, కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఎంఇఒలు డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ మాచర్ల డిఎం

ప్రజాశక్తి -మాచర్ల : స్థానిక ఆర్‌టిసి డిపోలో శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తామని డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి గురువారం తెలిపారు. మాచర్ల పరిసర గ్రామ ప్రజలు, ప్రయాణికులు వారి గ్రామాలకు సంబంధించిన బస్సు సర్వీసుల విషయంలో సమస్యలు, సూచనలు సలహాలు 9959225432 నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

దొడ్లేరులో బ్యాంకు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న బాధిత రైతులు

సిపిఎం నాయకులతో చర్చిస్తున్న సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు

దొంగదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

నీకేం పని అంటూ దుర్భాషలాడారు. దీనిపై బాధితులు క్రోసూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ బి.రవిబాబు కేసు నమోదు చేయకపోగా హనుమంతరావుపైనే దౌర్జన్యానికి దిగారు. అప్పటికే ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, మరికొందరు నాయకులు క్రోసూరుకు చేరుకున్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలనే డిమాండ్‌తో రైతులతో కలిసి క్రోసూరు సెంటర్లో రాస్తారోకో చేశారు. వారిపైనా ఎస్ఐ అనుచితంగా ప్రవర్తించారు. విజయ్ కుమార్‌ను స్టేషన్‌కు తరలించేందుకు యత్నించగా రైతులు, సిపిఎం కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇంతలో అక్కడికి చేరుకున్న సిఐ సిహెచ్ సురేష్.. సిపిఎం నాయకులతో చర్చించారు. దాడిపై విచారణ చేసి నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని హామీనిచ్చారు. దీంతో రైతులు, సిపిఎం నాయకులు రాస్తారోకోను విరమించారు. ఇదిలా సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు క్రోసూరుకు స్టేషన్‌కు వచ్చి సిపిఎం నాయకులతో చర్చించారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని నాయకులు కోరగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై రెండ్రోజుల్లో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాస్తారోకోలో రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్, రైతులు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

దాడికి ఖండన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

హనుమంతరావుపై దాడిని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజాసమస్యలపై నిరంతరం పని చేస్తున్న హనుమంతరావుని బెదిరించడానికి, అధికార పార్టీ అనే అహంతో దాడులకు పాల్పడటం పిరికిపందల చర్యని పేర్కొన్నారు. దాడులతో ప్రజా పోరాటాలను ఆపాలనుకోవడం మూర్ఖత్వమని, బాధిత రైతులు తలచుకుంటే ఏమౌతారో గుర్తించాలని సూచించారు. ఇలాంటి సంఘ వ్యతిరేక శక్తులకు పార్టీ పదవులిచ్చి టిడిపి మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయకుంటే ఆ పార్టీ ప్రోత్సాహంతోనే దాడులు జరుగుతున్నట్లు ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను దాడుల ద్వారా అణచాలనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని కోరారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తిమ్మిశెట్టి హనుమంతరావుపై టిడిపి నాయకులు దాడి చేయడాన్ని సిపిఎం మండల సిపిఎం కమిటీ తీవ్రంగా ఖండించింది. టిడిపి క్రోసూరు మండల అధ్యక్షుడు మొగలు జాన్, అతని తమ్ముణ్ణి వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులు, కౌలు రైతులపై పోలీసుల దౌర్జన్యాన్ని ఆయన ఖండించారు.

విద్యార్థులను ఇంటివద్దా చదివించాలి : శ్రీవల్లి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విద్యార్థులతో ఇంటి వద్దకూడా చదివించాలని అక్షయ విద్యాలయం డైరెక్టర్ వెలగ శ్రీవల్లి అన్నారు. గురువారం ప్రత్తిపాడులోని అక్షయ విద్యాలయంలో మెగా పేరెంట్ టీచర్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా పూర్వ విద్యార్థులు శ్రీవల్లిని సన్మానించారు. పాఠశాల చైర్మన్ వెలగ రాఘవయ్య చౌదరి, టిడిపి నాయకులు సిహెచ్ శివనాగేశ్వరావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

అడవితక్కెళ్లపాడులో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలం అడవితక్కెళ్లపాడులో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాధిస్తుందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడుల రాక, ఉద్యోగాల కల్పన, పథకాల అమలుకు ఇందుకు ఉదాహరణలని చెప్పారు. ప్రత్తిపాడు నియోజవర్గంలో కార్పొరేషన్ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, రోడ్లు, ఇన్నర్ రింగ్ రోడ్ మూడో దశ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

అంతా వారే చూసుకుంటారని అనుకోవద్దు

రోజుకు అరగంటైనా పిల్లల కోసం కేటాయించండి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో సమానంగా తల్లిదండ్రులకు బాధ్యత ఉంటుందని, బడికి పంపుతున్నాం.. అంతా ఉపాధ్యాయులే చూసుకుంటారులే.. అనే భావనను విడనాడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. గురువారం స్థానిక జెడ్‌పి బాలికల పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు (పిటిఎం 2.0) సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ ఉండాలని, వారి కోసం రోజుకు అరగంటైనా కేటాయించాలని చెప్పారు. సెల్ ఫోన్లు ఇచ్చి ఊరుకోవద్దని, వారానికోసారి పాఠశాలను సందర్శించి పిల్లల చదువుల గురించి ఆరా తీయాలని చెప్పారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో సున్నితంగా ప్రవర్తించాలని, గురువులనే పిల్లలు అనుకరిస్తారనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. క్రమ శిక్షణ లేని విద్యతో ఉపయోగం లేదన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు పల్నాడు జిల్లానుంచే నమోదైన విషయాన్ని గుర్తు చేసి ఉపాధ్యాయులకు అభినందించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. తల్లికి వందనం లబ్ధిపై వివరాలు అడిగారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రలకు తాడు లాగుడు పోటీలు నిర్వహించారు. తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కలెక్టర్ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఇఒ చంద్రకళ, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్.ఆనంద్‌కుమార్, హెచ్‌ఎం జె.మాధవిలత పాల్గొన్నారు.

తెనాలిలో మరో చోరీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పట్టణం రామలింగేశ్వరపేట బ్రాహ్మణ వీధిలో చోరీ ఘటన కలకలం రేపింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుమారు 20 గ్రాముల బంగారం, రూ.15 వేలు చోరీకి గురైనట్లు ఇంటి యజమాని మక్తని ఫణిప్రసాద్ శర్మ తెలిపారు. గత నెలలో తన తండ్రి మరణించగా నిద్ర కోసం తన తల్లిని విజయవాడలోని తమ బంధువులు ఇంటికి పపించామన్నారు. స్థానికులు ద్వారా సమాచారం తెలుసుకుని తమ ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెనాలి ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఫణిప్రసాద్ చెప్పారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించి వివరాలను సేకరిస్తున్నట్లు వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు తెలిపారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని శ్రీశైలంరోడ్డు గౌడ కాలనీ యర్రగడ్డలో నివాసముండే ఉప్పుతోళ్ళ సిద్దు కనిపించకుండా పోయాడు. గురువారం తెల్లవారు జామున 5 గంటల నుండి కనపిం చటం లేదు. 17 సంవత్సరాల వయస్సు, 5.2 అడుగుల ఎత్తు, తెలుపు రంగులో ఉండే సిద్దు బ్లూ అండ్ ఎల్లో టీ షర్టు, బ్లూ కలర్ జీన్స్ ధరించియున్నాడు. ఎవరికైనా సిద్దు సమాచారం తెలిసిన ఎడలా మాచర్ల పట్టణ సిఐ 7440796240, పట్టణ ఎస్ఐ 8639901698, 9133907066 నంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎవరి భూమీ కబ్జా చేయలేదు : రోశయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాను రిటైర్డు తహశీల్దార్ భూమిని కబ్జా జరుగుతున్నట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని ఈ వ్యవహారంతో తనకు సంబంధం లేదని మాజీ ఎమ్మెల్యే కిలారీ రోశయ్య వెల్లడించారు. గుంటూరులోని ఆయన నివాసంలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను కేవలం 30 ఏళ్లకు లీజుకు తీసుకున్న భూమిని అన్ని పత్రాలతో రిజిస్ట్రర్ కూడా చేయించుకున్నానని తెలిపారు. 2015లో సినిమా థియేటర్ కట్టుకునేందుకు మున్సిపాలిటీకి అనుమతులు కోరానని చెప్పారు. ఈ స్థలంపై ప్రతిసారి వివాదం చేస్తున్న గుమ్మడి రాజారావు భార్యను తనను కమిషనర్ పిలిచి మా ఇద్దరి డాక్యుమెంట్లు, కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని కమిషనర్ పరిశీలించారన్నారు. గుమ్మడి రాజారావును సరైన డాక్యుమెంట్స్ తెచ్చుకోమని కమిషనర్ సూచించారని తెలిపారు. రాజకీయాల్లో తన ప్రత్యర్థులు తనపై కావాలని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో టీచర్-పేరెంట్ సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెగా పిటిఎం టీచర్ పేరెంట్ కార్యక్రమం గురువారం ఉదయం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరై, పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను, చదువుపై పిల్లల శ్రద్ధను కనపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయవాడ ప్రోగ్రాం మేనేజర్ బి నాగమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, విద్యా కమిటీ చైర్మన్ షేక్ బషీర్ ఉన్నిసా, వైస్ చైర్మన్ జె శ్రీ దాస్, పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, చావా శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నూతక్కి రవికుమార్ సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, టి శ్రీనివాసరావు, రామచంద్రారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులను టార్గెట్ చేస్తున్న దొంగలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల మండలంలో దొంగలు రైతుల ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాటుపడుతున్నారు. మండల కేంద్రం దుగ్గిరాల గ్రామం దక్షిణ పొలాలలో మోటార్ల వైర్లు దొంగలించినట్లు రైతులు గుర్తించారు. గ్రామానికి చెందిన షేక్ హుమాయున్ జబీర్ వీరయ్యలతో పాటు సమీప గ్రామం కొలకలూరు గ్రామానికి చెందిన మరో ఇద్దరు రైతుల మోటార్లకు సంబంధించిన వైర్లు కత్తిరించి ఉండటాన్ని గురువారం గుర్తించారు. ఇప్పటివరకు ట్రాక్టర్ల బ్యాటరీలు నీటి పంపులు దొంగలించిన దొంగలు ఇప్పుడు మోటారు వైర్లు దొంగలించటం ప్రారంభించారు. వైర్లు ఎప్పుడు కత్తిరించినది రైతులు చెప్పలేకపోతున్నారు. వరి విత్తనాలు విత్తిన తర్వాత నీటి తడుపులు ఇవ్వడానికి వెళ్లి కత్తిరించబడిన వైర్లు చూసి అవాక్కు అయ్యారు. అయితే పోలీసులకు ఫిర్యాదు చేయటానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఇటీవల క్రమం తప్పకుండా జరుగుతున్న దొంగతనాలకు సంబంధించి అనేక మంది బాధితులు ఫిర్యాదు చేసి ఉన్నారు. ఇళ్లలో దొంగతనాలు ద్విచక్ర వాహనాలు కోళ్ళ ట్రాక్టర్ బ్యాటరీలు నీటి పంపులు తదితర కేసులలో బాధితులు ఫిర్యాదు చేసి ఉన్నారు కానీ ఏ ఒక్క కేసు కూడా ట్రేస్ కాలేదు. దీనితో ఫిర్యాదు చేసిన ఫలితం ఉండదని గ్రహించిన బాధితులు ఎవరు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

ప్రజాశక్తి -రెంటచింతల

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు బుధవారం రాత్రి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఎస్ఐ సిహెచ్. నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెంటచింతలలోనే ఆంజనేయస్వామి మాన్యా నికి చెందిన దాసరి రాజ శేఖర్, తాయా నరసింహారావు నూతన ద్విచక్ర వాహనంపై వస్తు ఎంపీడీవో కార్యాలయం ఎదుట గుంటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఈ నెల 5వ తేదీన ఢీకొట్టగా తీవ్ర గాయాలై గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో నరసింహారావు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు నరసింహారావు మృతి చెందడంతో తల్లిదండ్రులైన కోటేశ్వరి వెంకయ్యలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు క్షతగాత్రుడైన రాజశేఖర్ నరసరావుపేటలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ పోయినది
లింక్ డాక్యుమెంట్ నెం: 486/2005

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, పార్క్ రోడ్, 3 వ లైన్, డోర్ నెం: 1-1268 రు వాస్తవ్యులు అయిన మిరియాల సాంబయ్య గారి భార్య మిరియాల మేరి, వయస్సు 50సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ మిరియాల మేరి ది. 09-06-2025 వ తేదిన మంగళగిరి నుంచి తెనాలి వెళ్ళుటకు మంగళగిరి బస్టాండ్ నందు ఎదురుచూచున్న సమయంలో పోయినది. సదరు లింక్ డాక్యుమెంట్ నెం 486/2005 ది.19-01-2005, తేదిన శ్రీ S.R.O. మంగళగిరి కార్యాలయంలో రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంతవెతికినను దొరకలేదు.

షెడ్యూలు :- గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డి యిలాకా, మంగళగిరి టౌన్ ఏరియాలో డి.నెం. 134 రు, మింజుమలే నాకు హక్కులు కలిగి ఈరోజున నేను మీకు విక్రయించి స్వాధీనపర్చిన మంగళగిరి టౌన్, డోర్ నెం. 11-1076 రు ఫ్లాట్ నెం 60,61 కి ఖాళీ స్థలం హద్దులు:-

తూర్పు :- నాచే వదలబడిన అ33 లు వెడల్పు గల రోడ్డు హద్దు అ. 66 లు

దక్షిణం:- ప్లాట్ నెం 62 స్థలం హద్దు అ. 67 లు

పడమర:- చిలువూరి రామయ్య గారి భూమి హద్దు అ. 66 లు

ఉత్తరం : ప్లాట్ నెం 59 స్థలం హద్దు అ. 67 లు

ఈ హద్దుల మధ్య చ.గ.491.3 లు లేక చ.మీ. 412.69 ర్లు ఖాళీ నివేశన స్థలం మాత్రం.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచ గలరు. అట్లు కానీ పక్షమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మెము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.

మంగళగిరి,
తారీఖు :10-07-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

జనరల్ నోటీసు
In the court of the Hon□ble Additional Senior Civil Judge, Tenali
I.P. No. 14/2025

Between :
Aramandla Chakradhara Rao
.... Petitioner/Creditor

Vs

1) Yalavarthi Alivelu @ Alivelu Mangamma W/o Gopichand, R/o Ramalingeswara Pet, Tenali.
2) Yalavarthi Poornakumari, W/o late Venkata Krishna Prasad, R/o Ramalingeswara Pet, Tenali.
3) Yalavarthi Lakshmi Sudha D/o Late Venkata Krishna Prasad, R/o Ramalingeswara pet, Tenali
4) Yalavarthi Ajay Gopichand, S/o Late Venkata Krishna Prasad, R/o Ramalingeswara pet, Tenali
.... Respondents/Debtors (R1 to R4)

పై నెంబరు ఇ.పి.లోని పిటీషనరు క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ ది. 15-7-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీర స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 15-7-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
తెనాలి. సెల్ నెం. 9848363744.

జనరల్ నోటీసు
In the court of the Hon□ble Additional Senior Civil Judge, Tenali
I.P. No. 10/2025

Between :
Aramandla Nirmala Devi
.... Petitioner/Creditor

Vs

1) Yalavarthi Alivelu @ Alivelu Mangamma W/o Gopichand, R/o Ramalingeswara Pet, Tenali.
2) Yalavarthi Poornakumari, W/o late Venkata Krishna Prasad, R/o Ramalingeswara Pet, Tenali.
3) Yalavarthi Lakshmi Sudha D/o Late Venkata Krishna Prasad, R/o Ramalingeswara pet, Tenali
.... Respondents/Debtors (R1 to R3)

పై నెంబరు ఇ.పి.లోని పిటీషనరు క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ ది. 16-7-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీర స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 16-7-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
తెనాలి. సెల్ నెం. 9848363744.

జనరల్ నోటీసు
In the court of the Hon□ble Additional Senior Civil Judge, Tenali
I.P. No. 15/2025

Between :
Myneni Lakshmi Swarajyam
.... Petitioner/Creditor

Vs

1) Yalavarthi Alivelu @ Alivelu Mangamma W/o Gopichand, R/o Ramalingeswara Pet, Tenali.
2) Yalavarthi Poornakumari, W/o late Venkata Krishna Prasad, R/o Ramalingeswara Pet, Tenali.
3) Yalavarthi Lakshmi Sudha D/o Late Venkata Krishna Prasad, R/o Ramalingeswara pet, Tenali
.... Respondents/Debtors (R1 to R3)

పై నెంబరు ఇ.పి.లోని పిటీషనరు క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ ది. 24-7-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీర స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 24-7-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
తెనాలి. సెల్ నెం. 9848363744.

IN THE COURT OF THE HON□BLE IInd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT TENALI
O.S. No. 468/2024

Between
తురగా రవీంద్రబాబు ....వాది

ఎదిరి

చుండూరు రమణమూర్తి .... ప్రతివాది

టు,
చుండూరు రమణమూర్తి, తండ్రి: మోహనరావు, డాక్టర్, నివాసం: డోర్ నెం.14-28-22, ఉప్పులూరి వారి వీధి, మారీస్‌పేట, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరుగల దావాలోమీరు ప్రతివాదిగా వుండి వున్నారు. పై కోర్టు ద్వారా మీకు సమన్లు పంపినందున కోర్టు ప్రాసెస్ రైటర్ ద్వారా వచ్చిన సమనులు మరియు పోస్టు ద్వారా వచ్చిన సమనులు తీసుకొనక కాలయాపన చేయుచూ కోర్టుకు హాజరు కాకుండా కాలయాపన చేయుచున్నారు. పై కోర్టు ద్వారా మీకు సమనులు తీసుకొనుటకు, మీరు కోర్టు ఈ ప్రకటన ద్వారా తెలిసికొని ది. 24-7-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు కోర్టుకు తెలియపర్చుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 24-7-2025

ఇట్లు
సైకం దుర్గాప్రసాద్,
సోలా శంకర్,
వాది తరపు అడ్వకేట్స్, తెనాలి.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION) :: GUNTUR
OS No: 718/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager ....Plaintiff
And
Lingala Nagaiah □.. Defendant
To.
Lingala Nagaiah, S/o. Gurupadham, R/o.#6-118/25, Krishnamandhiram, Etukuru, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 23-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:23-07-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION) :: GUNTUR
OS No: 526/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager ....Plaintiff
And
Gurupalli Venkata Swamy□.. Defendant
To.
Gurupalli Venkata Swamy, S/o. Venkanna, R/o. #7-9-2, 1st Line, Jhony Colony, Near Vasantharayapuram, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 04-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 565/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager ....Plaintiff
And
Chilaka Purushothama Rao□.. Defendant
To.
Chilaka Purushothama Rao, S/o. Vijaya Sagar, # 7-17-369/11, 5/5, Mallikarjunapet, Near Saibaba Temple, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 28-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 28-07-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL.JUNIOR CIVIL JUDGE:: GUNTUR
OS No: 546/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager ....Plaintiff
And
Guduri Yezra □.. Defendant
To.
Guduri Yezra, S/o. Babu Rao, R/o. #7-6-67 (old), 35-20-1115 (New), 3/3, Sanjeevaiah Nagar, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 17-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 17-07-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE IV ADDL.JUNIOR CIVIL JUDGE:: GUNTUR
OS No: 610 / 2022

Between:
State Bank Of India, SMEC,Guntur,
Rep.by it□s Chief Manager....Plaintiff
And
Sripathi Sankeerthana □.. Defendant
To.
Sripathi Sankeerthana, R/o. #25-17-123/21,12/2, Srinivasa Ras Thota, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 11-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 11-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న ఆడ్మిషన్లు

ప్రైవేట్ పాఠశాలల్లో తగ్గుదల : ఎంఇఒ సురేష్

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఎంఇఒ ఎ.సురేష్ చెప్పారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గుతున్నాయన్నారు. గడిచిన విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో జడ్‌పి బాలికల హైస్కూల్‌లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించటం, తన పరిధిలోని 26 మోడల్ స్కూల్స్‌లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండటంతో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకం పెరిగిందని, విద్యార్థుల చేరికా అంతే పెరిగిందని చెప్పారు. మాచర్ల టౌన్, రూరల్ పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్‌లో 735 ఆడ్మిషన్స్ పెరగగా ప్రైవేట్ స్కూల్స్‌లో 357 ఆడ్మిషన్స్ తగ్గాయని, ఎయిడెడ్ స్కూల్స్‌లో 32 ఆడ్మిషన్స్ తగ్గాయని వివరించారు.

పిఎసిఎస్‌లకు త్రిసభ్య కమిటీల నియామకం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని అంగలూరు, ఈపూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్) పాలకవర్గాలుగా త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈపూరు సొసైటీ అధ్యక్షునిగా విడపలపాటి హనుమయ్య, సభ్యులుగా అయినాల కోటేశ్వరరావు, చిందుకూరి నరసింహారావు నియమితులయ్యారు. అంగలూరు సొసైటీ అధ్యక్షునిగా తిరుమలశెట్టి బాలయ్య, సభ్యులుగా సోమిశెట్టి ఆంజనేయులు, పాశం యలమందను నియమించారు.

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ శ్రీనివాసరెడ్డి, న్యూరాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు సౌమ్య

మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో న్యూరో విభాగంలో అరుదైన చికిత్స

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ హాస్పిటల్ న్యూరో విభాగంలో అరుదైన చికిత్స విజయవంతంగా నిర్వహించామని నరసరావుపేట మహాత్మా గాంధీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 65 ఏళ్ల మహిళ తీవ్రమైన తలనొప్పి, మూర్ఛలతో కోమాలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు తమ హాస్పిటల్‌కు తెచ్చారని, న్యూరాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు సౌమ్య పరీక్షించి తల లోపల రక్త నాళం ఉబ్బి పగిలి రక్తస్రావమైనట్లు గుర్తించారని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం అధికంగా ఉంటుందని, ప్రాణాపాయం తప్పినా కోమా నుండి బయట పడడం చాలా అరుదని అన్నారు. న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ సౌమ్యతో పాటు వైద్య బృందాన్ని అభినందించారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు సౌమ్య మాట్లాడుతూ ఇటువంటి రోగికి పల్నాడు జిల్లాలో తొలిసారిగా 'ఎండోవాస్కులర్ అనూరిజం కాయిలింగ్' అనే శస్త్ర చికిత్స కొన్ని గంటల పాటు శ్రమించి చేశామని చెప్పారు. రక్తనాళాలు ముడుచుకుపోకుండా మెదడు రక్త నాళాల లోనికి నిమోడిపైన్ ఇంజెక్షన్ ఇచ్చి తద్వారా మెదడు వాపుని తగ్గించే శస్త్ర చికిత్స ఆధునాతన పద్ధతిలో విజవంతంగా నిర్వహించామని వివరించారు. ప్రస్తుతం బాధితురాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. ఈ వైద్య ప్రక్రియలో సహకరించిన వైద్య బృందం డాక్టర్ సుధీర్ చక్రవర్తి, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ విద్యాసాగర్, కారసాని శ్రీనివాసరెడ్డి, అనిల్‌రెడ్డి నర్సింగ్ సిబ్బందికి డాక్టర్ సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.లక్షకుపైగా ఖర్చు

- ఇకపై ప్రతి శనివారం నో బ్యాగ్ డే
- మేగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వినుకొండ

మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ (పిటిఎం)లు విద్యావ్యవస్థలోనే కొత్తవిప్లవానికి నాందిగా నిలవబోతున్నాయని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఒకటో వార్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థినులతో ముచ్చటించారు. వారి ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆట పాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ నో బ్యాగ్ డే అమలు చేస్తున్నామన్నారు. మెగా పిటిఎంల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (పిటిఎం 2.0) 'పిల్లల బంగారు భవిష్యత్ కోసం...బడి వైపు ఒక అడుగు' కార్యక్రమం జరిగింది. పట్టణంలోని జెడ్‌పి పాఠశాలలో జరిగిన మీటింగ్‌లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు. నెలకొక మారు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులను కలసి తమ పిల్లల నడవిడిక, చదువు ఎలా సాగుతుందో విచారించాలన్నారు. ఇది విద్యార్థులకు ప్రేరణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఉయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదవి ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, విద్యనేర్పిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు, పుట్టిన ఊరుకు మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ గురించి వివరించి ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.లక్ష నుండి రూ.లక్షన్నర వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకున్న ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. పాఠశాలలలో ప్రతి రెండు మూడు నెలలకి మోటివేషన్ క్లాసులు ప్రారంభించాలని ప్రిన్సిపాల్ వనపాల్‌రెడ్డికి సూచించారు. గతేడాది పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణ సాధించడంపై అభినందించారు. అనతరం విద్యార్థులకు ఒక మొక్క, గ్రీన్ పుస్తకం అందించారు. టిడిపి నాయకులు పి.అంజయ్య, పి.పుల్లయ్య, ఎంపిడిఇఒ జి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఒ రవికుమార్, ఎంపిపి జి.పూర్ణయ్య, జి.సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రెంటచింతల

చిన్నారులని చూస్తుంటే తన బాల్య స్మృతులు గుర్తొస్తున్నాయని, తానూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యూనిఫారం ధరిస్తే మనమందరం ఒకటేననే భావన వ్యక్తమవుతుందన్నారు. ఈ పాఠశాల రాష్ట్రంలోనే టాప్ అని ప్రకటించి ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగాన్ని వినిపించారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ ఫాదర్ గోవిందు బాలస్వామి అధ్యక్షత వహించగా తహశీల్దార్ మేరీ కనకం ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు, హెచ్‌ఎం దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. లింగంగుంట్లలోని శంకరభారతిపురం ఉన్నత పాఠశాల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల విజయానికి మెరుగైన నైపుణ్యాలు ఎంతో అవసరమని, కాలానికి అనుగుణంగా చురుకుతనం, సున్నితత్వం, బాధ్యతాయుతంగా ఆలోచించే ధోరణిని ప్రతి విద్యార్థి పెంపొందించుకోవాలని చెప్పారు. మార్కులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరుగుతోందన్నారు. మాదకద్రవ్యాల వ్యసనాలు, సోషల్ మీడియా నుండి విద్యార్థులను దూరంగా ఉంచాలని, పిల్లల కదలికలను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ధైర్యంగా చెప్పాలని విద్యార్థులకు సూచించారు. సమస్య వస్తే దాన్ని అధిగమించి ముందుకు సాగాలన్నారు. క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వల్ల దుష్ఫలితాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంతోష్, ఆర్డీవో, తహశీల్దార్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమరావతి నిర్మాణం కూటమికి సాధ్యం కాదు

- అమెరికాలోనే లేని క్వాంటమ్ వ్యాలీ ఇక్కడెలా వస్తుంది?
- ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేసిన ప్రభుత్వం
- వాలంటీర్ల వల్ల వైసిపి నాయకులకు ప్రజలతో సంబంధం తెగింది
- వైసిపి విస్తృత సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వ మోసాలను తెలిపే బాబు షూరిటీ - మోసం గ్యారంటీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి శ్రేణులకు ఆ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.2.70 లక్షల కోట్లను పథకాల రూపంలో వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకు అందించామని, అయితే వాలంటీర్ల ద్వారా పథకాలు ఇవ్వడంతో నాయకులకు ప్రజలతో సంబంధం తెగిపోయిందని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీల పేరిట ప్రజలను మోసం చేసిందన్నారు. తల్లికి వందనం పథకం 30 లక్షల మందకి పైగా ఇవ్వలేదని, ఉచిత బస్సు పథకం జిల్లా వరకు పరిమితమంటున్నారని, పి4 ద్వారా పథకాలకు పంగనామం పెట్టారని అన్నారు. పి4 ఆచరణ సాధ్యం కాదన్నారు. క్వాంటం వ్యాలీ అని కొత్త పల్లవిని సిఎం ఎత్తుకున్నారని, అది అమెరికాలోనే ఇంతవరకు రాలేదని, ఆంధ్రాలో ఏ రకంగా వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికీ అమరావతిలో నీళ్ల తోడి పోసుకునే పనిలోనే ఉన్నామన్నారు. రాజధాని ఎప్పుడు నిర్మాణం అవుతుంది? ఎప్పుడు క్వాంటం వ్యాలీ వస్తుంది? అని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో మిర్చి క్వింటాళ్ రూ.22 వేలుంటే నేడు రూ.10 వేలు కూడా లేదని, పొగాకు, మామిడి రైతులు సైతం నష్టాల ఊబిలో చిక్కుకుపోయారని చెప్పారు. రాజధానికి గతంలో భూములిచ్చిన రైతులకు పూర్తి పరిహారం ఇవ్వకుండా మళ్లీ 44 వేల ఎకరాలు కావాలని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అమరావతి నిర్మాణం కూటమికి సాధ్యం కాదని అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంపై పెట్టిన దృష్టి సంక్షేమ పథకాలు అమలుపై పెట్టాలన్నారు. వల్లభనేని వంశీని 140 రోజులు, నందిగం సురేష్‌ను 151 రోజులు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని 51 రోజులు జైలులో ఉంచారని, ఇంకా ఎంతోమంది వైసిపి నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు ఇంకా జైల్లోనే ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వేధింపులకు గురైన వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పూనూరు గౌతమ్‌రెడ్డి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు పోటీ పరీక్ష పుస్తకాలను అందుబాటులో ఉంచండి

ప్రజాశక్తి-ఈపూరు

వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ గురువారం సందర్శించారు. రికార్డులను, పుస్తకాలను పరిశీలించారు. నిరుద్యోగులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావుకు సూచించారు. అనంతరం పాఠకులతో మాట్లాడారు.

వైఎస్ షర్మిల పర్యటన వివరాలు వెల్లడిస్తున్న చిలకా విజయ్ కుమార్, ఇతర నాయకుల

నేడు అమరావతి రానున్న వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - తుళ్లూరు

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం రాజధాని అమరావతికి రానున్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం ఉద్ధండరాయునిపాలెంకు వస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ చెప్పారు. మధ్యాహ్నం గంటలకు 1.15 లకు గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ లోని కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి బయలుదేరి గం 3.30 లకు ఉద్ధండ రాయునిపాలెంకు వస్తారు. గం 4 గంటలకు మీడియా సమావేశంలో మాట్లాడతారు. ఉద్ధండ రాయునిపాలెం లో 2015 అక్టోబర్ 22 న ప్రధాని మోడీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన ప్రదేశానికి షర్మిల రానున్నారు. మే 2 న రాజధాని పునః నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు మోడీ రాజధానికి వస్తున్న సందర్భంగా షర్మిల ఉద్ధండరాయునిపాలెం వచ్చేందుకు యత్నించగా ప్రభుత్వం అడ్డుకుంది. దీంతో ఆమె రాజధానికి రాలేకపోయారు. శుక్ర వారం రాజధాని అమరావతి లోని సచివాలయం సమీపంలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల రాక ప్రాధాన్యత సంతరించుకుంది. షర్మిలను ఈసారి కూడా అడ్డుకుంటారా.. అన్న చర్చ రాజధానిలో జరుగుతోంది. రాజధాని నిర్మాణానికి ముందుగా భూములిచ్చిన రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం మలివిడతలో మరో 44 వేల ఎకరాలను భూ సమీకరణ ద్వారా తీసుకోవాలనే నిర్ణయం తదితర అంశాలపై షర్మిల మాట్లాడే ఉన్నందున ఆమెను ప్రభుత్వం అడ్డుకొని తీరుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

గుంటూరు ఛానల్ ను పరిశీలిస్తున్న నన్నపనేని శివాజి తదితరులు

అసంపూర్తిగా గుంటూరు ఛానల్ మరమ్మతులు

ప్రజాశక్తి - పెదకాకాని

నిత్యం కొన్ని లక్షల మందికి మంచినీరు పొలాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ కాలువ గుర్రపు డెక్కె తొలగింపు, కాలువ గట్ల మరమ్మతు పనులు అసంపూర్ణంగా జరుగుతున్నా యని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి అన్నారు. గురువారం రైతులతో కలిసి గుంటూరు ఛానల్ ను పరిశీలించిన శివాజీ మాట్లాడుతూ కొన్ని లక్షల మందికి మంచి నీరు పొలాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ కాలువ గుర్రపు డెక్కెతో పుడుకుపోయిందన్నారు. అయితే గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగించడం కాకుండా దానిపై గడ్డి మందు పిచికారి చేశారన్నారు గడ్డి మందు పిచికారి చేయడం వలన నీరు విషం పూరితంగా మారాయని ఈ నీరు తాడేపల్లి మండలం సీతానగరం నుండి వట్టిచెరుకూరు మండలం వరకు గుంటూరు మరియు చుట్టుపక్కల 44 గ్రామాలకు తాగటానికి సరఫరా అవుతుంది అని అన్నారు. ప్రజలు ఇలాంటి కలుషితమైన నీరు తాగితే అనారోగ్యానికి గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ కట్టలు అనేక చోట కోతకు గురి అయినాయని కాల్వ కట్టలు మరమ్మతులు చేయాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే నామమాత్రంగా పనులు చేస్తున్నారన్నారు. పెదకాకాని నుండి గోళ్ళమూడి వెళ్లే రోడ్డు కాలువ లాకులు తుప్పు పట్టి నిర్వహణ సరిగలేక శిధిలావస్థకు చేరాయని లాకులు మరమత్తులు చేయాలని అన్నారు. కాలువ కట్టల పై జరుగుతున్న పనులను చూసి రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నామమాత్ర చర్యల వల్ల వర్షం పడితే తిరిగి పొలాలకు గండ్లు పడే పరిస్థితి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కౌవులు రైతు సంఘం నాయకులు సంకూరి నీలాంబరం, రైతులు వి.వీరాంజనేయులు, డి.వినోద్ బాబు,డి. భవానిశంకర్, జి.నాగరాజు, ఎస్.గోపి,డి.సాంబశివరావు పాల్గొన్నారు

కెవిపి కాలనీలో పర్యటిస్తున్న కమిషనర్

ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ప్రధాన రోడ్ల వెంబడి ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బందే తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ కెవిపి కాలనీ, జోసఫ్‌నగర్, కావేరి కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రధాన రోడ్ల ఆక్రమణలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్వరలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్‌కి, డ్రైన్ల వ్యర్థాలు తీయడానికి ఆటంకంగా ఉన్న రోడ్, డ్రైన్ల ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. అటువంటి వారు జిఎంసి ఏర్పాటు చేయనున్న వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవడానికి వెండింగ్ కార్డ్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఏసిపి వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరావతి సామాజిక పింఛను ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - తుళ్ళూరు

ఇచ్చిన హామీ మేరకు అమరావతి సామాజిక ఫెన్షన్ ను పునరుద్ధరించాలని రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో గురువారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ అర్జీ అందజేశారు. గత ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. పెరుగుతున్న ధరలతో జీతాలు సరిపోవటం లేదని, తమ జీతాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతవరం గ్రామంలోని కార్మికులను ఇతర గ్రామాలకు పంపిస్తున్నారని, ఆ గ్రామాలకు వెళ్లి వచ్చేందుకు నెలకు రూ 3వేలు ఛార్జీల రూపేణా వ్యయం చేయాల్సి వస్తోందని, ఈఎస్ఐ పిఎఫ్ మినహాయించగా వచ్చే జీతం రూ 10 వేలలో రూ 3 వేలు ఛార్జీలకు పోతే రూ7 వేలు మాత్రమే చేతికి వస్తున్నాయని చెప్పారు.చాలీచాలని జీతంతో కుటుంబ అవసరాలు తీరక అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులను ఇతర గ్రామాలకు పంపకుండా సొంత గ్రామంలోనే పారిశుధ్య విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ను కోరారు. రాజధానిలో కార్మికుల సంఖ్య తగ్గడంతో పని భారం

పెరిగిందని,పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యేకు అర్జీ ఇచ్చిన వారిలో పారిశుధ్య కార్మికులు శేషయ్య, వెంకటరమణ,సునీత, శివకుమారి, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

సమస్య ఉంటే చర్చిద్దాం రండి..

వైసిపి అధినేత జగన్‌పై ధ్వజమెత్తిన మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ రైతాంగానికి ఎలాంటి కష్టం కలగకూడదన్న చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రైతాంగానికి పరామర్శ పేరిట వైసిపి అధినేత జగన్ చిత్తూరు జిల్లాలో పర్యటించిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణా మాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించే పంటను ఎంతో గౌరవప్రదంగా చూడాలని, అందుకు భిన్నంగా జగన్, ఆ పార్టీ శ్రేణుల పైశాచిక ఆనందం కోసం ట్రాక్టర్ల కింద మామిడికాయలు వేసి తొక్కించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సమస్య సష్టించి రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం జగన్ చిల్లర రాజకీయాలకు నిదర్శనమన్నారు. రైతాంగానికి సమస్యలుంటే అసెంబ్లీ సాక్షిగా చర్చకు రావాలన్నారు. అసెంబ్లీ కి రాకుండా వర్క్ వర్క్ ఫ్రం బెంగళూర్ అన్నట్టుగా ఆయన వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఎస్ పి, డి ఎస్ పి స్థాయి అధికారులపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. పార్టీలు ప్రభుత్వాలు మారినా అధికారులు శాశ్వతమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం అంగీకరించ బోదన్నారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని ఆయన హితవు పలికారు.

శ్రీమేధలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కొత్తపేటలోని శ్రీమేధా కామర్స్ జూనియర్ కాలేజిలో గురు వారం తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమ ంలో శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. అలాగే పూర్వ విద్యార్థులు భరద్వాజ్, కె.అయ్యప్ప పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ రామిశెట్టి వెంకటరమణదాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందకిషోర్ మాట్లాడుతూ నిపుణ్ భారత్ లక్ష్య సాధనలో ఉపాధ్యాయులతోపాటు, తల్లిదండ్రులు కూడా భాగస్వాములై పిల్లల జీవితాల్లో మార్పునకు కృషి చేయాలన్నారు. అనం తరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు ఎంతో అలరించాయి. కార్యక్ర మంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో అధికారుల సమావేశం

ప్రజాశక్తి - పెదనందిపాడు

రాష్ట్ర ఎన్నికల కమిషన్, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు పెదనందిపాడు తహసీల్దార్ ఎస్ హేనాప్రియ బూత్ స్థాయి అధికారులకు పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వారి విధుల పై జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది. గురువారం పూర్తి రోజు నిర్వహించిన ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

అధికారులతో తహశీల్దార్ హేనాప్రియ

మాట్లాడుతున్న డిఎఒ నాగేశ్వరరావు

ప్రకృతి వ్యవసాయ రకాలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆర్ఎస్‌కె సిబ్బంది కలిసి పనిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు అన్నారు. పుల్లడిగుంట గ్రామంలోని రైతునేస్తం ఫౌండేషన్‌లో జిల్లా కేడర్ అందరికీ ఖరీఫ్ కాలం ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అగ్రికల్చర్ అధికారి నాగేశ్వరావు హాజరై మాట్లాడి వారు నిర్వర్తించే విధులను, ఇప్పటి దాకా వారు అభివద్ధి చేసిన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత అన్ని ప్రధాన పంటలలో అంతర పంటలు, ఎర పంటలు అందరి రైతులతో తప్పనిసరిగా వేయించాలని అన్నారు. రైతులకు రసాయన ఎరువులు, పురుగు మందులపై ఖర్చు తగ్గించాలని, అంతేకాక ప్రతీ గ్రామంలో ప్రకతి వ్యవసాయంలోని అన్ని రకాల మోడల్స్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆర్ఎస్‌కె సిబ్బందితో కలిసి చేయాలని ఆదేశించారు. జిల్లా యాంకర్ గోపి చంద్ సిబ్బంది సాగు చేస్తున్న ఏ.టీ.ఎం, ఏ గ్రేడ్, న్యూట్రి గార్డెన్స్, వారి యొక్క సొంత భూమి వివరాలు తెలుసుకొని, సిబ్బంది అందరూ కలిసి మిగతా రైతులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపియమ్ సత్యనారాయణ, ఎన్ఎఫ్ఏలు, ఎంటిఎల్, ఇతర ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.తొలుత ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి జిల్లాలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను, సిబ్బంది విధులు బాధ్యతలు డి.ఎ.ఓకు వివరించారు.

ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ మెంబర్‌గా తమ్మర్ల మస్తాన్

ప్రజాశక్తి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. అయితే ఏప్రిల్ 16న జారీ చేసిన ఉత్తర్వుల్లో కమిటీ ఛైర్పర్సన్గా బొందలపాటి అమరేశ్వరిని నియమించారు. తాజాగా ఎమ్మెల్యే రామాంజనేయులు గౌరవ ఛైర్మన్‌గాను ఛైర్పర్సన్గా అమరేశ్వరి, మరో 18 మంది సభ్యులతో పాలకవ ర్గాన్ని ప్రకటించింది. మార్కెట్ యార్డ్ మెంబర్‌గా పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి మస్తాన్ కృతజ్ఞతలు తెలిపారు.

లింగారావుపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశం, ఒప్పిచర్లలో టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్న పంగులూరు పున్నయ్య, వెల్దుర్తిలో విద్యార్థినులతో మాట్లాడుతున్నఎమ్మెల్యే సతీమణి శోభారాణి, దుర్గిలో..

పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు

ఫొటో 2

ప్రజాశక్తి–చిలకలూరిపేట

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో తల్లి దండ్రులు ఆత్మీయ సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గోడనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాలో..

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉసా సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం నాడు బడి పండుగ కార్యక్రామానికి తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కౌన్సిలర్ పార్వతి, పాఠశాల కమిటీ చైర్మన్ నరేంద్ర సచివాలయం అడ్మిన్ సాగర్ వాసవి క్లబ్ సత్య నారాయణ సురేష్ నాగమల్లేశ్వరరావు మీరావలి పాల్గొన్నారు.

10వ వార్డు మున్సిపల్ పాఠశాలో

స్థానిక 10వ వార్డు లో ఉన్న మున్సి పల్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్, టీచర్ ఆత్మీయ సమావేశం ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, షేక్ అబ్దుల్ మజీద్.వార్డు సెక్రటరీ షేక్ దరియావలి, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ ఎస్.విజయలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఫర్జాన్ పర్వీన్, విద్యార్థుల త ల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మద్ది కామయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో..

పసుమర్రులోని మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయులు వై.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ట్ మేనేజర్ సివిల్ సప్లయి, చిలకలూరిపేట మండల స్పెషల్ ఆఫీసర్ బి. నారదముని, మద్ది లక్ష్మయ్య కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి అయిన కె. శ్రీనివా సరావు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ కోటా సుదర్శన్,వైస్‌చైర్మన్ షేక్ గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – యడ్లపాడు

లింగారావుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.వి.రామిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ షేక్ కరీమున్, ఎంపిటిసి ఆలోకం వీర రాఘవయ్య, ఎస్ఎం షేక్ జాన్ వలి, గ్రామ పెద్దలు ఆలోకం పెద్దబ్బయ్య, నంబూరు కృష్ణారావు, మురుకుట్ల శ్రీధర్, తోకల సత్యనారాయణ, తులాబంధు సత్యనారాయణ గుంటుపల్లి రమణయ్య, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, విజయ శామ్యూల్, మేరీ శౌరీలు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మాచర్ల రూరల్

కృష్ణవేణి జూనియర్ కళాశాలలో పేరెంట్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, టీడీపి సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంభోజు వేణు, నందూరి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపల్ యనమదల వెంకట రామయ్య, డైరెక్టర్స్ శ్రీనివాసరావు, సుబ్బారావు, తదితర అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గన్నారు.

ప్రజాశక్తి – కారంపూడి

ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒప్పిచర్లలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరు పుల్లయ్య 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన అంగడి పావని, చంద్రిక, స్రవంతి, శ్రావణిలను సత్కరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండపల్లి. అప్పారావు, చిరుమామిళ్ల. శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, లక్ష్మయ్య, పవన్, సాంబ, కోటేశ్వరరావు, శివరావు కృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ రామకోటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 సమావేశాలు నిర్వహించారు. రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ డి.బ్రహేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సలహాలు సూచనలు చేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తండ్రులకు టగ్గాఫ్ వార్,తల్లులకు మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, తల్లిదండ్రులు , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – వెల్దుర్తి

ప్రభుత్వ విద్యలో నాణ్యతకు పెద్దపీట వేసేలా విద్యావ్యవస్థల్లో కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి జూలకంటి అన్నారు. గురువారం వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, పులుసు గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–ఈపూరు

స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచింగ్ మీటింగ్ వేడుకలు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.పద్మజ, ఎంఈఓ రామ తులసి, మాట్లాడారు. ఎంపీడీవో వి.శ్రీనివాసరావును ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బి.ఆంజనేయులు, సర్పంచ్ పి.చెంచయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి –దుర్గి

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని దుర్గి మండల ఎంపీపీ సునీత సాయి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బెంజిమెన్ జడ్పిటిసి శెట్టిపల్లి ఎలమంద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – విజయపురిసౌత్

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ విద్య అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. గురువారం విజయపురిసౌత్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల,క్యాంపు-1,క్యాంపు-2, డా.బీఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాల, ఏపీఆర్ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ - టీచర్స్ నిర్వహించిన సమావేశాల్లో కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపు కోటయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు, బొబ్బిలి చంద్రశేఖర్, రాంచంద్ నాయక్, సీహెచ్ అప్పలరాజు, కట్టారాజు, మస్తాన్, ఘంటా ధనుంజయరావు, షాజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణ

హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి – సత్తెనపల్లి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం భఅగుబండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, టిడిపి నాయకులు అన్నదాత వెంకటరామయ్య, అన్నదాసు సాయిబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి – పెదకూరపాడు

స్థానిక హెచ్ డబ్ల్యులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. గురువారం మేగా పేరెంట్స్ డే కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి సాంబశివరావు అధ్యక్షత వహించారు. పెదకూరపాడు మాజీ సర్పంచ్ అత్తిమళ్ళ నళిని జ్ఞాపకార్థం ఆమె భర్త టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు తన సొంత నిధుల నుంచి అందించారు. మండల విద్యాశాఖాధికారి తాడిశెట్టి సత్యనారాయణ, అతిథులుగా జిల్లా టిడిపి మహిళా కార్యదర్శి షేక్ ముంతాజ్ , సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ క్రోసూరు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రామగోపాలరావు, ఎంపీటీసీ నిర్మల , పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కనకపూడి మరియమ్మ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల జాన్ బాబు అజ్మల్లా, షేక్ . మస్తాన్ షరీఫ్, షేక్ దిలీప్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మండలములోని అభినందన జూనియర్ కాలేజీ, విజయ విద్యా విహార్ హైస్కూలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

కూటమి ప్రభుత్వ పనితీరు బాగోలేదు..

ప్రజాశక్తి–పల్నాడుజిల్లా

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ పనితీరు ఏమాత్రం బాగాలేదని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలో కాసు మహేష్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇస్తామన్న నిరుద్యోగ భఅతి,రైతులకు అన్నదాత సఖీభవ, మహిళలకు ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని ప్రకటించి ఏడాది పాలన దాటినా ఊసే లేదన్నారు. పథకాలు ఇవ్వలేదని ప్రజలు తీవ్ర అసహనంతో ఉంటే ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజల మధ్యకి పోయి ఇది మంచి ప్రభుత్వమని, సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్యకు ఎలా వెళుతున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చేతకానితనాన్ని ఎమ్మెల్యేల మీద, మంత్రుల పైన నెడితే ఎలా అని అన్నారు. రైతుల పక్షాన నిలబడి ప్రతిపక్షపాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి పై ప్రభుత్వం అనేక ఆంక్షలు విధిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సిఐ ఎన్.నాగమల్లేవ్వరరావు

విద్యార్థులు సమమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పజాశక్తి–సత్తెనపల్లి

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే వారు అనుకున్న జీవిత లక్ష్యాన్ని సాధించగలరని సత్తెనపల్లి పట్టణ సీఐ ఎం నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక హెూలీ ఫ్యామిలీ స్కూల్లో జరిగిన స్కూల్ ఎలక్షనర్, స్కూల్ లీడర్స్, స్కూల్ అసిస్టెంట్ లీడర్స్, గ్రూప్ కెప్టెన్ ప్రమాణ స్వీకారం, పేరెంట్స్ మీటింగు కార్యక్రమాలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ రాణి అధ్యక్షత వహించారు. ఈ సభలో సీఐ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల మంచి వాతావరణంలో విద్యతో పాటు విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవర్చుకునే విధంగా విద్యా బోధన చేస్తున్న అరుదైన పాఠశాలల్లో హెూలీ ఫ్యామిలీ స్కూల్ ఒకటని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి వేదికను, వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే జీవితంలో సక్సెస్ సాధించగలరని అన్నారు. కార్యక్రమంలో 12వ వార్డు సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ అనంత కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రశాంత, మోహన్ కుమారి, రాగిని రాణి తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వండి

ప్రజాశక్తి – విజయపురిసౌత్

వెనుకబడిన మాచర్ల ప్రాంతానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా డ్వామా పిడీ మూర్తి ని టీడీపీ నేతలు కోరారు.గురువారం మాచర్ల మండల పరిషత్ కార్యాలయ సందర్శనకు వచ్చిన డ్వామా పిడీ ని మాజీ మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు గుండాల శ్రీను కలిసి మాట్లాడారు.ల్యాండ్ డెవలప్మెంట్ స్కీం ను పునరుద్ధరించమని కోరారు.పండ్ల తోటలు,నీటి కుంటలు, షెడ్‌లు రైతులకు అధికంగా కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చంబాయి తండా సర్పంచ్ దుర్గయ్య, పెద్దిరాజు తగుళ్ల కృష్ణ,మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, జబ్బార్ నాయక్, గురవయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయం : ఆర్తిమళ్ల

ప్రజాశక్తి – పెదకూరపాడు

ప్రజా సంక్షేమం, అభివృద్దే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తాళ్లూరు, పెదకూరపాడు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఇంటింటికి టిడిపి నాయకులు పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వై.బ్రహ్మయ్య, బెల్లంకొండ రాంగోపాల్రావు, భాష్యం ఆంజనేయులు, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, అండ ప్రసాదు, షేక్ ముంతాజ్, మలాట్ రఫీ, గుడిపూడి బాబురావు, మిర్తీ మౌలాలి, 163 బూత్ కన్వీనర్ షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి – మాచర్ల రూరల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి "సుప రి పాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మదార్ షాహెబ్, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, నియోజకవర్గ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి, మంగళగిరి జరిగిన తల్లిదండ్రుల సమావేశం, దుగ్గిరాలలో తల్లికి వందనం చేస్తున్న విద్యార్థినులు, పెదకాకానిలో జరిగిన సమావేశం

ఆహ్లాదకరంగా తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి

స్థానిక కె.వి.రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడేపల్లి ప్రధానోపాధ్యాయుల భీమిరెడ్డి తాతిరెడ్డి అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 ఆహ్లాదంగా పండగ వాతావరణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. తల్లితండ్రులు పిల్లల ప్రగతి గురించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రధానోపాధ్యాయుల తాత్‌రెడ్డి, తహశీల్దార్ డి.సీతారామయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. డ్రైవర్స్ కాలనీ యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస మంజరి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలె ప్రజా ప్రతినిధులు ధారా దాసు, ఇట్టా పెంచలయ్య, ఓలేటి రాము, ఇట్టా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరి పట్టణం వీవర్స్ కాలనీలోని ఎంటీఎంసీ హైస్కూలులో "మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్" ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ చైర్మన్ వంగర హనుమాన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు టి.జానకి దేవి, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, పడవల మహేష్, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, రాష్ట్ర నాయిబ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, స్కూలు వైస్ చైర్మన్ బిట్రా చెన్న కేశ్వరి, సీనియర్ నాయకులు వంగర పెదలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం విద్యార్థుల పండుగలా జరిగింది. స్థానిక బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలు తమ తల్లులతో తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా తల్లుల పాదాలు కడిగి వారి దీవెనలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభా దేవి స్థానికులు ఎం.గాంధీ ఎర్ర మాసం మృత్యుంజయరావు, ఎం.వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, గణేష్ పాల్గొన్నారు. బాలుర హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు వెనిగళ్ళ కృష్ణప్రసాద్, పఠాన్ జున్నుఖాన్. వల్లూరు నరసింహారావు, షేక్ నాగూర్, కొండ నాయక్., పర్వతనేని హర్ష గ్రామ కార్యదర్శి వినేకానంద పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

ఫిరంగిపురంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురువారం నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ సీబీఎస్ఈ, వివిఐటి వివా పాఠశాలలు ప్రత్యేక కార్యక్రమలు నిర్వహించారు. మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డా.సంధ్యారాణి, సిస్టర్ జ్ఞానమ్మ, వివిఐటి వివా పాఠశాల డైరెక్టర్ ఏలి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఆర్‌సిజెసి దీనపూర్ కాలేజీలో మెగా స్టూడెంట్ పేరెంట్ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సైబర్ నేరాలు గురించి ముఖ్య అతిథిగా వచ్చిన వీరయ్య వివరించారు. స్టూడెంట్స్ మంచి నడవడికతో నడుచుకొని తమ జీవితంలో ఎదగాలని హృదయ రాజు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండ్ కె.మేరీ, స్టాఫ్ పాల్గొన్నారు.

బేతపూడిలో..

మండలంలోని బేతపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం సభలు గురువారం ఘనంగా నిర్వహించారు. సభలో హెచ్‌ఎం ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సర్పంచి గంధూళి ఆదంబి తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

219వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 219వ రోజుకు చేరుకున్నా యి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, కార్మిక నాయకులు కూరపాటి స్టీవెన్, సాంబయ్య, యెహోషువ, ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దుర్గారావు మాట్లాడారు. కార్యక్రమంలో కూరపాటి స్టీవెన్, బి అంకయ్య, రమాదేవి, దుర్గాంబా, ఇస్మాయిల్, ఆరిఫ్, సుబ్బారావు పాల్గొన్నారు. దీక్షల్లో ఎం.గురవయ్య, పిచ్చియ్య, నాగేశ్వరరావు, ఎం.సుబ్బారావు, ఆశీర్వాదం కూర్చున్నారు.

సాగునీరు విడుదల

ప్రజాశక్తి - దుగ్గిరాల

కాలువలను పరిశీలిస్తున్న ఎఇ

బకింగ్‌హామ్ కెనాల్‌కు సాగునీరు విడుదల చేసినట్లు జల వనరుల శాఖ కృష్ణా పశ్చిమ డెల్టా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.సుధాకర్ తెలిపారు. డెల్టా కాలువలకు విడుదల చేసిన త్రాగునీరు ఖరీఫ్ కు కొ సాగిస్తున్నట్లు తెలిపారు. గురువారం కాలువల పరిశీలనకు దుగ్గిరాల వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా చివరి భూముల వరకు సాగునీరు అందిం చెందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. డెల్టా ప్రధాన కారువ బకింగ్ హామ్ కెనాల్‌కు గురువారం 17 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.శీనివాసరావు, ఎఇ ఎల్.లక్ష్మీనారాయణ, ఎల్ఎస్ లక్ష్మణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి

పాత మంగళగిరి జీ.ఆర్ స్కూల్‌లో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్కూల్లో 1982- 88 సంవత్సరాల్లో ఒకటి నుండి ఆరో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు, పూర్వ విద్యార్థి వాకా మాధవరావు గౌడ్ అధ్యక్షత వహించారు. సభలో 9 మంది ఉపాధ్యాయులు, టీచర్లను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ ప్రతినిధులు కుర్నెళ్ల శ్రీను, చింతక్రింది వెంకటేశ్వరరావు, బల్లా శీను, కటారి ఏడుకొండలు, గుంటి బాలకోటేశ్వరి, సత్యవతి, ప్రమీల, భాగ్యలక్ష్మి, వడిశా సురేష్ , తాటి నాగరాజు తదితరులు పాల్గొనారు.


గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కేన్సర్ పై అవగాహన శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో గురువారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సౌజన్యంతో సిఆర్‌డిఎ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. 200 మంది ఈ శిబిరానికి హాజరు కాగా బసవతారకం ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. బసవతారకం ఆసుపత్రి సిఈఓ డాక్టర్ కూరపాటి కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలోనే అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడారు. శిబిరంలో బసవతారకం ఆసుపత్రి సీఓఓ సునీల్ టాండన్, వైద్యబృందం హెచ్‌ఓడిలు హరికృష్ణ, సంతోష్, కృష్ణప్రసాద్, వైద్యులు శ్రవణకుమారి, సులోచన, రవిశంకర్, అబ్దుల్, సిమ్రన్‌తో కలసి నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్ సిబ్బంది సేవలు అందించారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మాట్లాడుతున్న పోతినేని

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

జీవితంలో ఎదుగుదల ఉండాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలని టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలో గల మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్లో బి ఆర్ నగర్ లో మెగా పేరెంట్ టీచర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, ఎగ్జామినేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు రంగశెట్టి నరేంద్ర, విద్యా కమిటీ చైర్మన్ నిర్మల, హై స్కూల్ హెచ్‌ఎం ఎస్ శ్రీనివాసరావు, మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం ఉష, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వివి జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఉద్బోధించారు.గురువారం తుళ్లూరులోని కెవిఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పి టి ఎం 2.0) జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఓ సిహెచ్. కృష్ణ, ఎంపిడివో కె.శిల్పా, ఎంఈవో వి.రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి దామినేని శ్రీనివాసరావు, హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నేలపాటి విజయ, పంచాయతీ కార్యదర్శి ఆర్.రమణ, టిడిపి నాయకులు ధనేకుల సుబ్బారావు, బండ్ల పట్టాభిరామయ్య, కాటా అప్పారావు పాల్గొన్నారు.

పీఠాధిపతులు సన్మానించిన రమేష్ దంపతులకు

ఆశ్రమం పీఠాధిపతికి సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక కుప్పురావు కాలనీ గురు దత్తాత్రేయ ఆశ్రమంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం ప్రస్తుత పీఠాధిపతులు పోలంకి చిన్న సుబ్బారావు గురువును స్థానిక మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిష్య బృందం ప్రతినిధులు తలశిల జయలక్ష్మి, మన్నెం విజయ, ఆలూరి వాసంతి, రామినేని సులోచన తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లి ఎంపీయుపి పాఠశాలలో ఘనంగా మెగా పిటిఎమ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ప్రవేశపెట్టిన మెగా పిటిఎం కార్యక్రమం గురువారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ఎంపీయుపి స్కూల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంకా నాగేశ్వరరావు, టిడిప కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, విద్యాదాత కొండా శ్రీనివాసరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ నంద గోపాల్, నాయకులు తోటకూర ప్రవీణ్, బడ్డు మహేంద్ర, విద్యా కమిటీ చైర్మన్ బి.విజయవర్మ, ఉపాధ్యాయులు సుధా రత్నకుమారి, ఆర్.దుర్గాదేవి ఎం.రవి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెగా పిటియం కార్యక్రమం ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమెడ గ్రామంలో పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా జరిగింది. పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. టిడిపి మాజీ మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడారు. అనంతరం పాఠశాలలకు, అంగన్ వాడి కేంద్రానికి సంబంధించి కుర్చీలు, భోజనం ప్లేట్లు, వాటర్ పైపులు అవసరం ఉందని ఉపాధ్యాయులు అడుగగా వాటిని త్వరలోనే పాఠశాలలకు అందజేస్తామని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, నాయకులు నామతోటి రాంబాబు, కాసరనేని అంకినీడు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాధవి, శివ నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న భాష్యం రామకృష్ణ

విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారు సర్వతోముఖాభివృద్ధిని సాధించటానికి తమవంతు కృషి చేస్తున్నామని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్‌మీట్ 2.0 కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు, ఆసక్తి ఉన్నత రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు, వారు జీవితంలో ఉన్నతమైన విజయాలను అందుకునేందుకు అవసరమైన సమగ్ర ప్రణాళికను తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్‌లో రూపొందించటం జరుగుతుందన్నారు. సమావేశంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, సర్వేయర్ సునీల్‌కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న భానుమూర్తి

మహోన్నత వ్యక్తి బొమ్మిడాల భానుమూర్తి

ఎస్ శాంతిప్రియ ఐఏఎస్

ప్రజాశక్తి - గుంటూరు

పెద్దగా చదువుకోకపోయినా స్వయంకృషితో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించి, దేశ విదేశాలలో విస్తరించటంతోపాటు, ఉద్యోగులకు, సామాజిక బాధ్యతతో గ్రామీణప్రాంత విద్యార్థుల అభివృద్ధికి ఇతోధికంగా చేయూత అందిస్తున్న గొప్ప దార్శనికులు బొమ్మిడాల భానుమూర్తి అని ఏపీ స్టేట్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ అన్నారు. బొమ్మిడాల భానుమూర్తి గ్రూపు కంపెనీల వ్యవస్థాపకులు భానుమూర్తి 94వ పుట్టినరోజు వేడుకలు స్థానిక రింగ్‌రోడ్డులోని వెల్‌కం హోటల్లో నిర్వహించారు. పలువురు వ్యాపార ప్రముఖులు, గ్రూపు కంపెనీల ఉద్యోగులు, బంధుమిత్రుల మధ్య భానుమూర్తి కేక్ కట్ చేశారు. శాంతిప్రియ మాట్లాడుతూ వ్యాపారాలలో కుటుంబ వారసత్వం, కష్టపడేతత్వం ద్వారా కుటుంబ బంధాలు బలోపేతం అవుతాయన్నారు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న అన్నదమ్ములు ముగ్గురు గ్రూపు కంపెనీలను ఆదర్శంగా నిలపటం మిగతా వారికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఆర్ డొనేషన్లు, స్కాలర్‌షిప్స్, ఛైర్మన్ ట్రోఫీ బెస్ట్ బిజినెస్ అవార్డు, స్పెషల్ అవార్డు, లాంగ్ సర్వీస్ అవార్డులు, సెక్టార్ హెడ్ అవార్డులు, బిజినెస్ హెడ్స్ అవార్డులు అందచేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు భావన్నారాయణ, కోటిరత్నం, రాజావరప్రసాద్, భానుప్రకాష్, పిటి శ్రీకుమార్, బయో ఫార్మ హెడ్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని ఎస్‌కెబిపిఎం హైస్కూల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు హాజరై మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం అందచేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుందని చెప్పారు.తాను చదువుకున్న పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌కు హాజరు కావటం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లింద్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార కట్టడాలపై ఉపేక్షించేది లేదు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

అనధికార కట్టడాలు, లే అవుట్స్, హెూర్డింగ్స్‌ని ఉపేక్షించేది లేదని, కేవలం నోటీసులకే పరిమితం కాకుండా నిర్మాణ దశలోనే చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. అందుకు సచివాలయ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. గురువారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికార కట్టడాలు, లే అవుట్స్, హెూర్డింగ్స్‌పై ప్రజలు, ప్రజా ప్రతినిధులు ద్వారా తమ దష్టికి వస్తున్నాయని, వాటి నియంత్రణలో క్షేత్ర స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 25వ తేదీలోపు సదరు కట్టడాలు, లే అవుట్స్, హెూర్డింగ్స్ కు నోటీసులు ఇచ్చి, తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసులు అందించిన వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. కార్యదర్శులు, అధికారులు జాబ్ చార్ట్ మేరకు విధులు నిర్వహించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ కార్యదర్శులు, అధికారులు ఉదయం 6 గంటలకు తమ పరిధిలో క్షేత్ర స్థాయిలో ఉండాలన్నారు. ప్రతి అనధికార కట్టడం పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఆక్రమణలు, కోర్టు కేసులు, మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సుఅర్జ కుమార్, ఏసిపిలు, టిపిఎస్ లు, టిపిబిఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ.. విధానాలు మార్చుకోకుంటే

కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు

పల్నాడు సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న ఏవి నాగేశ్వరరావు

కేంద్రంలో వరుసగా 3వ సారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్‌లకు పక్షాన నిలిచి ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ దూకుడుగా వ్యవహరిస్తున్నారని తన విధానాలు మార్చుకోకుంటే కార్మికుల ఆగ్రహానికి ప్రధాని మోడీ గురికాక తప్పదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. నరసరావుపేటలో సంఘం కార్యాలయంలో సిఐటియు జిల్లా సమావేశం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె హనుమంత రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులకు, స్కీమ్ వర్కర్లకు, రైతులకు, ఉద్యోగులకు సిఐటియు రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల మందికి పైగా సమ్మెలో పాల్గొన్నారని, దేశంలో కోట్లాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారన్నారు. అన్ని జిల్లా, పట్టణ కేంద్రాలలో 600 లకు మండల కేంద్రాలలో సమ్మె నిర్వహించారని గ్రామ స్థాయిలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు హర్తాల్ లో నిర్వహించారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, తదితర స్కీం వర్కర్లను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. దేశంలో 36 కోట్ల మంది రాష్ట్రంలో 60 లక్షల మంది భవన నిర్మాణ, ఆటో, ట్రాన్స్పోర్ట్ తదితర రంగాలలో అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విభాగాలలో చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. వీరందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరల చట్టం చేయాలని కేరళ రుణ విమోచన చట్టం చేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి రుణాల మంజూరు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి 200 రోజులు పని కల్పించి రూ 600 చెల్లించాలన్నారు. విద్యుత్ సంస్కరణల పేరిట ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై భారాలు వేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవటం సిగ్గుచేటన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు నాయకులు ప్రజల్లో చైతన్యం నింపి పోరాటాలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, అనుబంధ సంఘాల నాయకులు డి శివకుమారి, జి మల్లేశ్వరి, కెపి మెటిల్డా దేవి, తెలకపల్లి శ్రీను, బొంకూరి వెంకటేశ్వర్లు, షేక్.సిలార్ మసూద్, పేరుబోయిన వెంకటేశ్వర్లు, బందగీ సాహెబ్, హరిపోతురాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కమిషనర్ పులి శ్రీనివాసులు

: మాట్లాడుతున్న లావు రత్తయ్య

ఒత్తిడి లేని విద్యతోనే విద్యార్థుల అభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం ఏటుకూరులోని జెడ్పీ హైస్కూల్లో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాల్లోని మెరుగైన విద్యా విధానాలను పరిశీలించి, రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ స్కూల్స్‌ని బలోపేతం చేయడానికి కషి చేస్తున్నారన్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధ్యానత ఇస్తున్నారన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, వారిలోని ప్రతిభను గుర్తిస్తే ఉన్నంతంగా అభివద్ధి చెందుతారన్నారు. తాను ప్రభుత్వ స్కూల్స్‌లో చదివి, ఉపాధ్యాయుల ప్రోత్సహం వలన ఐఏఎస్ అధికారిగా నిలిచానన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను షోకేస్‌లో బొమ్మలుగా చూడకుండా సమాజం పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, హెచ్ఎం వై.వాణి, విద్యాకమిటి ఛైర్మన్ రోజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ అని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బి.టెక్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సిలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి వంటి ఐదు సూత్రాల వల్లనే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సాంస్కతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి యూనివర్సిటీలో నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం వివిధ కంపెనీలలో అత్యధిక వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ కూరపాటి మేఘన,రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లఘు ఉద్యోగ భారతి అధ్యక్షులుగా తులసి యోగిష్‌చంద్ర

ప్రజాశక్తి-గుంటూరు

లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర అధ్యక్షులుగా తులసి యోగిష్‌చంద్ర ఎన్నికయ్యారు. లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశం గురువారం అరండల్‌పేటలోని యోగిభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గత రెండేళ్లలో సంస్థ ప్రగతి, ఆర్థిక నివేదికను సమర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంఘటన కార్యదర్శి ప్రకాష్‌చంద్ర హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అట్లూరి రమేష్, కోశాధికారిగా ధరణీష్ ధనికుల, ఉపాధ్యక్షులుగా కమల నయన్‌బంగ్, రామలింగ, నల్లమోతు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా గుత్తా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శులుగా అట్లూరి సునీతా నారాయణ, హరిదాసుల చంద్రశేఖర్, తోట రామకష్ణ, దాట్ల తిరుపతిరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శ్రీధర్ చిట్టిప్రోలు, విఠల్‌ప్రసాద్, మార్పు వెంకటేశం, పందిళ్లపల్లి ప్రవీణ్, రాజులపాటి వెంకటరాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌చంద్ర మాట్లాడుతూ దేశాభివద్ధికి చిన్న, పెద్దతరహా పరిశ్రమలు ముందుకు రావాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి 'లఘు ఉద్యోగ భారతి' జాతీయ స్థాయిలో కృషి చేస్తుందని వివరించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తులసి యోగిష్‌చంద్రకు తులసి గ్రూప్ అధినేత తులసి రామచంద్రప్రభు, పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్‌కుమార్, రామచంద్ర బ్రదర్స్ అధినేత పుష్పాల సుబ్బారావు, ఆక్వా వాటర్ కంపెనీ అధినేత సాయి, సత్యా ఇంపెక్స్ అధినేత తోటా రామకష్ణ పలువురు అభినందించారు. పలువురు సభ్యులు చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించగా ఆయా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా పనిచేస్తానని యోగిష్ అన్నారు.